www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
శుక్రవారం 02 మే 2025

విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003

# అప్పులు కట్టేందుకు మళ్లీ అప్పు

## సీఎం రేవంత్ రెడ్డి



- రూ.1.02 లక్షల కోట్లు అప్పు తెచ్చినా
- ఇదంతా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుణ్యమే
- వారానికి ఒక రోజు సెలవు కార్మికుల పోరాట ఫలితమే

**కలంజ్యోతి, హైదరాబాద్:** కేసీఆర్ చేసిన అప్పులు కట్టేందుకు మళ్లీ అప్పు తేవాల్సిన దుస్థితి ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫలితంగా రూ.1.02 లక్షల కోట్లు అప్పు చేశామని చెప్పారు. గురువారం రవీంద్ర భారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు. గత పదేళ్ల కాలంలో సింగరేణిని నిర్వీర్యం చేశారన్నారు. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశామని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలన మొత్తం అప్పుల కుప్పగా మారిందన్నారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టినా.. మూడేళ్లకే కూలిందన్నారు. ఆయన కుటుంబం పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. వాటిని కట్టేందుకు నిధులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికి మరో రూ.1.02 లక్షల కోట్లు అప్పు తేవాల్సి వచ్చిందన్నారు. అప్పులు, వడ్డీలు కట్టడానికే నిధులు సరిపోకపోయినా.. అన్ని పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల ఇంట్లో సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు పంథానికి పోవొద్దని సూచించారు. ఆర్టీసీని ఆదుకునేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.

# ఉగ్రవాద అంతం.. మా పంతం

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా

- దేశంలో ఉగ్రవాదాన్ని ఏరేస్తాం
- ఎక్కడ ఉన్నా శిక్షించడం ఖాయం



2లో

# తెలంగాణ వేగుచుక్క శ్రీకాంతాచారి



2
కలంజ్యోతి
శుక్రవారం 02.05.2025 General News

# ఉగ్రవాద అంతం.. మా పంతం

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**కలంజ్యోతి, న్యూ ఢిల్లీ :** ఉగ్రవాదాన్ని అంతం చేయడమే తమ లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. గురువారం ఆయన మీడి యాతో మాట్లాడారు. ఉగ్రవాదులను ఎక్కడున్నా వెతికి పట్టుకుని శిక్షిస్తామని చెప్పారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద చర్యలకు గట్టిగా సమా ధానమిస్తున్నామని వెల్లడించారు. ఉగ్రవాదులు పిరికి దాడి చేయడం ద్వారా పెద్ద విజయాన్ని సాధించామని భావిస్తే అది పొరపాటే అని, ఇది నరేంద్రమోడీ ప్రభుత్వమనే విషయాన్ని గుర్తుం చుకోవాలని హితవు పలికారు. దాడులకు పాల్పడిన ఏ ఒక్కరూ కూడా తప్పించుకోలేరన్నారు. దేశంలోని ప్రతీ అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించడమే తమ సంకల్పమని అన్నారు. ఈ పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులు మాత్రమే కాదని, మొత్తం ప్రపంచం భారత్ వెంట నిలుస్తోందని, పహల్గామ్ దాడికి పాల్పడిన వారికి ఖచ్చితంగా తగిన శిక్ష తప్పదని అమిత్ షా హెచ్చరించారు.



# ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## మాజీ జెడ్పీటీసీ చికొండ్ర శ్రీశైలం

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** సకాలంలో ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ జెడ్పీటీసీ చికొండ్ర శ్రీశైలం డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నివాసంలో నాగర్ కర్నూల్ మండల బీఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో సకాలంలో రైతులు పండించిన పంటలను కొనుగులు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అకాల వర్షంతో రైతులు పెద్దఎత్తున నష్టపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రచార ఆర్భాటం కోసమే తాపత్రయం పడుతుందన్నారు. రోజుకో కొనుగలు కేంద్రం ప్రారంభిస్తున్నారు. కానీ, గ్రామస్థాయిలో రైతులు పండించిన పంటలలు 10 రోజులు అయిన ఎవరు కొనుగోలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నల్లగంటి వెంకటయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ కు ఉచిత శిక్షణ

**కలం జ్యోతి, మంచిర్యాల:** యూపీఎస్సీసీఎస్ఏటీ 2026 (సివిల్ సర్వీసెస్) పరీక్ష కోసం 2025-26 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100 మంది మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీలు) అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తుల స్వీకరిస్తున్నట్టు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వుడ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించినట్టు వెల్లడించారు. అభ్యర్థులు ఆన్లైన్ లో https://cet.cgg.gov.in, www.tmreistelangana.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# తెలంగాణ వేగుచుక్క శ్రీకాంతాచారి




**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్:** తెలంగాణ వేగుచుక్క శ్రీకాంతా చారి అని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన శ్రీకాంతా చారి మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, తెలంగాణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక వహించిన విశ్వ కర్మ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి అతడు మా జాతి రత్నం అని కొనియాడారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ శ్రీకాంత్ చారి పేరున ఏదైనా ఒక స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మా కుటుంబానికి చేసింది చాలా తక్కువ అని హైదరాబాదులో ఎల్బీనగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న హాస్పిటల్ కు శ్రీకాంత్ చారి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమ నేత దరువు అంజన్న మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం శ్రీకాంతచారి జయంతి, వర్ధంతులను అధికారికంగా జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా 90 మంది ఉద్యమకారులను నింగి నేల మేము సైతం శ్రీకాంత చారి మెమోరియల్ అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాళ్ల బండి విష్ణు, పుల్లోజు అశోక్ చారి, వీరాచారి, సంగీత దర్శకులు విష్ణు కిషోర్, సినిమా హీరో రఫీ రోషం బాలు, గుండ్రాతి శారద, నింగి నేల మేము సైతం గౌరవ అధ్యక్షులు యాదగిరి, ప్రసన్న కుమారస్వామి, రోహిణి, అనురాధగౌడ్, శివారెడ్డి, ఇందిరా, సతీష్, దశరథ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మధుసూదనాచారి

- నింగి, నేల ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి స్మారక అవార్డు ప్రదానోత్సవం





# పట్టుదలతోనే విజయం సాధ్యం

## పదో తరగతి టాపర్లకు జిల్లా కలెక్టర్ అభినందన



**కలంజ్యోతి, నిర్మల్ :** కష్టపడితే ఏదైనా సాధ్యమని, విజయానికి పట్టుదలే పునాది అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల, ఖానాపూర్‌కు చెందిన జాదవ్ ఈశ్వర్ 561 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలవగా, భుక్యా గౌతమ్ 558 మార్కులు సాధించి ప్రతిభను చాటాడు. గురువారం జిల్లా కలెక్టర్ విద్యార్థులను స్వయంగా కలెక్టరేట్ లోని తన ఛాంబరులో శాలువాలతో సత్కరించి, మిఠాయిలు తినిపిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థుల విజయం గర్వించదగిన విషయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషికి ఇది నిదర్శనమని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా విధానం వల్లే ఈ ప్రతిభ వెలుగులోకి వచ్చింది అని వివరించారు. ఈ ఫలితాలు జిల్లా యంత్రాంగానికి నూతన ఉత్తేజానిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, సీపీఓ జీవరత్నం, వ్యాయామ ఉపాధ్యాయులు భుక్యా రమేష్, ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం విక్రయిస్తే రేషన్ కార్డు కట్

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**కలంజ్యోతి, మంచిర్యాల :** అర్హులైన నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఈ బియ్యం విక్రయిస్తే లబ్ధిదారుల రేషన్ కార్డు రద్దు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. చౌకధరల దుకాణాల ద్వారా జిల్లాలోని తాండూర్ మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన 11 మంది రేషన్ కార్డుదారులు తాము ప్రభుత్వం ద్వారా పొందిన సన్నబియ్యంను విక్రయించిన సమాచారం మేరకు సంబంధిత లబ్ధిదారుల రేషన్ కార్డులు రద్దు చేసినట్టు వెల్లడించారు. 11 మంది రేషన్ కార్డుదారులు అచలాపూర్ గ్రామానికి చెందిన కుంకుమొట్టి మహేష్‌కు బియ్యం విక్రయించిన సమాచారంతో మహేష్ నివాసంలో తనిఖీలు చేయగా సన్నబియ్యం లభించినట్టు వెల్లడించారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం సంబంధిత రేషన్ కార్డులను రద్దు చేశామన్నారు.

## అనుమానాస్పదంగా యువకుడు మృతి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్:** మండల పరిధిలోని సిరసవాడ గ్రామంలో అనుమానాస్పదంగా యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. శిరసవాడ గ్రామానికి చెందిన మంగలి రమేష్(30) అదే గ్రామంలో తన కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవాడు. గురువారం ఉదయం నిద్రిస్తున్న రమేష్‌ను నిద్ర లేపడానికి వెళ్ళిన నాయనమ్మకు తన ఇంటి కిటికీ చున్నీతో ఉరేసుకొని విగతజీవిగా కనిపించాడు. రమేష్ ఒంటిపై రక్తపు మరకలు, గాయాలు ఉండడంతో నాయనమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## ఎస్ఐకి ప్రశంస పత్రం అందజేసిన ఎస్పీ

**కలంజ్యోతి మల్యాల:** మల్యాల ఎస్సై నరేష్ కుమార్ గురువారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మల్యాల పోలీసు స్టేషన్ పరిధిలో కేసుల పరిష్కరానికి సత్వార న్యాయం చేయడంతో నేరలా నియంత్రణకు తగు చర్యలు తీసుకున్నందుకు ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు మరింత న్యాయం చేసేందుకు సహకరిస్తానని ఎస్ఐ నరేష్ కుమార్ పేర్కొన్నారు.





### సమస్యల పరిష్కారం కోసమే

## మార్నింగ్ వాక్

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మా ర్నింగ్ వాక్ ను ప్రారంభించినట్టు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో గురువారం స్థానిక నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ చేపట్టారు. పలు సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్నింగ్ వాక్ తో ప్రజల్లోకి చొచ్చుకెళ్లే అవకాశం దొరికిందన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ రాంబాబు, ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, లింగారెడ్డి దానయ్య, వరదరాజులు, అనిల్, విజయ్, మహంకాళి రావు, రాజేశ్వర్, చిన్న, మాధవ, శంకర్ గౌడ్, ఆంజనేయులు, ఝాన్సీ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులను ఆదుకోవాలి

**కలంజ్యోతి, గీసుకొండ :** ఆటో కార్మికులను ఆదుకోవాలని ఎలుకర్తి హవేలి గ్రామానికి చెందిన న్యూ కాకతీయ ఆటో యూనియన్ అధ్యక్షుడు బైరి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఎలుకుర్తిలో నిర్మాణ కార్మికులు, పంచాయతీ ఉద్యోగ కార్మికులు, ఆటో కార్మికుల ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్టు తమకు ఏడాదికి రూ.12 వేలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమేష్, భిక్షపతి, యువరాజ్, కృష్ణ, రాజు, రాజు, అశోక్, శ్రీను, రమేష్, కుమార్ స్వామి, రజిని కుమార్, రాజు, రాజు, నరసింహస్వామి, నాగరాజు, కంచి దామోదర్ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో తల్లీకొడుకు మృతి

**కలంజ్యోతి, తాడూరు :** తాడూరు మండలం తుమ్మలసూరు గ్రామంలో విషాదం చోటు చేసుకున్నది. పిండిగిర్ని దుకాణంలో విద్యుత్ షాక్ తో తల్లి జయమ్మ(40), కొడుకు శ్రీకాంత్(15) మృతి చెందారు. పిండిగిర్ని నడుపుతుండగా శ్రీకాంత్ విద్యుత్ షాక్ కు గురయ్యారు. దాంతో కొడుకును రక్షించుకునే ప్రయత్నంలో తల్లి జయమ్మ, శ్రీకాంత్ ను లాగే ప్రయత్నంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. దాంతో తల్లీకొడుకులు తల్లి మృతి చెందారు. ఆస్పత్రికి తరలించగా వారు అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పరామర్శించి ప్రభుత్వం తరపున ఆదుకుంటామాని హామీ ఇచ్చారు.



## పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**కలంజ్యోతి, మల్యాల :** మండలలోని ముత్యంపేట గ్రామంలో అంబేద్కర్ సంఘ భవనం నందు గురువారం పామాయిల్ సాగు గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఫామ్ ఆయిల్ సాగు ప్రాముఖ్యత, సాగు వివరాలు, లాభాల గురించి రైతులకు వివరించారు. ఎకరానికి రూ.1140 డిడి కట్టి పామాయిల్ రైతుగా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. తొలకరి వర్షాలు ప్రారంభం కాగానే మొక్కలు నాటుకోవాలని తెలిపారు. డ్రిప్ పరికరాలకు 90 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్టు వెల్లడించారు. వడగల్లు వాన, కోతుల బెడద , గాలి దుమారం మరియు అకాల వర్షాలు వల్ల ఎటువంటి ఇబ్బంది లేని పంట పామాయిల్ మాత్రమే అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే చంద్ర దీపక్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ కారుణ్యా కుమార్ , లోహియా ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధి నిమ్మ అనిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**కలంజ్యోతి, మల్యాల :** విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం మల్యాల, తక్కల్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత సమ్మర్ క్యాంప్ ను మండల విద్యాధికారి జయసింహారావు ప్రారంభించారు. 100 మంది స్టూడెంట్స్ కు ఉదయం 6 గంటల నుంచి 10 వరకు ఆటలు, డ్యాన్స్, యోగా తో పాటు, ఇంగ్లీష్ గ్రామర్, మ్యాథ్స్, సైన్స్ క్లాస్ లు నిర్వహించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగభూషణం, అంజయ్య, గౌతమి, సాగర్, మమత, రాకేష్, భాగ్యలక్ష్మి, వలంటీర్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.


## సమ్మె తాత్కాలిక విరమణ



**కలంజ్యోతి, మల్యాల:** 12 రోజులుగా జేఎన్టీయూహెచ్ కొండగట్టు కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల రెగ్యులరైజేషన్ కోసం జరు గుతున్న నిరవధిక సమ్మెను తాత్కాలింగా వి ర మిం ఆ రు . గురువారం కళాశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వనాథరాజు, డాక్టర్ శ్రీనివాస్, సమ్మె జరుగుతున్న శిబిరానికి వచ్చి జేఎన్టీయూ వైస్ ఛాన్స్ లర్ సూచన మేరకు ఉద్యోగ భద్రత విషయంలో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఫ్యాకల్టీ రెగ్యులరైజేషన్ పై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఇతర సమస్యలపై కూడా అధికారికంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, రాకేష్, అనిల్ కుమార్, శ్రీనివాస్, కుమార్, రాజు, స్వాతి పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

### డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు



**కలంజ్యోతి, నిర్మల్ :** సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో నిర్మల్ నియోజకవర్గంలోని 43 మంది లబ్ధిదారులకు రూ. 18 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే, నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని అన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, ఇంద్రకరణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, బొల్లోజి నర్సయ్య, భుజంగ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, పట్టణ అధ్యక్షులు చిన్ను, వివిధ ఆలయాల చైర్మన్ లు గంగోని భూరాజ్, భోజాగౌడ్, కొండ శ్రీనివాస్, గాజుల రవి కుమార్,బాపయ్య, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ జెండా ఆవిష్కరణ

**కలంజ్యోతి, నర్సాపూర్:** హత్నూర మండలంలోని లోటస్ కంపెనీ, దౌల్తాబాద్ ఆటో యూనియన్, సుగుణ కంపెనీ, గుండ్ల మాచనూర్ హమాలీ యూనియన్, కంపెనీల వద్ద కార్మిక యూనియన్ల అడ్డాల వద్ద గురువారం మేడే సందర్భంగా నాయకులు సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు మహిపాల్ మాట్లాడుతూ మేడే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం కార్మిక వర్గ విజయానికి చిహ్నంగా నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సీఐటీయూ మోటార్ ట్రాన్స్ ఫోర్ట్ ఉపాధ్యక్షులు కే శేఖర్, అంగన్వాడీ మండల నాయకురాలు విజయ, నీరు కృష్ణ, లోటస్ కంపెనీ కార్మికులు వీరేశం, శ్రీనివాస్, సుగుణ కంపెనీ కార్మికులు, షబీర్, సాయిలు, గుండ్ల మాచునూర్ అమాలి కార్మికులు భిక్షపతి, కృష్ణ, గ్రామపంచాయతీ కార్మికులు శంకరయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మేడే ఉత్సవాలు

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్:** మేడే సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ లోని శ్రీనివాస్ నగర్ బస్ స్టాప్, 126 డివిజన్ శ్రీనివాస్ నగర్, మక్దుంనగర్, అంజయ్యనగర్, బీరప్పనగర్, జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్, జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డ్ సహా పలు ప్రాంతాల్లో ఏఐటియుసి, సిపిఐ జండాలను ఎగురవేశారు. షాపూర్ నగర్ హమాలి అడ్డ వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. అనంతరం షాపూర్ నగర్ పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ రావు అధ్యక్షత వహించగా.. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, ప్రముఖ శాస్త్రవేత్త సోమ సుందర్ హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో ఉమా మహేష్, యేసు రత్నం, శ్రీనివాస్, నరసింహారెడ్డి, దుర్గయ్య, కోశాధికారి సదానంద్, ప్రవీణ్, హైమావతి, నరసయ్య, నాయకులు సాయిలు యూసుఫ్, కే వెంకటేష్, చంద్రయ్య, బాల్రాజ్, ఏం సహదేవరెడ్డి, సి వెంకటేష్, రాములు, కృష్ణ శ్రీ, నర్సయ్య, స్వామి, యాదగిరి పాల్గొన్నారు.



## పాలమూరు ప్రాజెక్టులన్నీ
# వేగంగా పూర్తిచేస్తాం

### మంత్రులు ఉత్తమ్, జూపల్లి



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ వేగంగా పూర్తి చేస్తామని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నార్లాపూర్ ఏదుల వట్టెం కరివేన రిజర్వాయర్లలో 50 టీఎంసీల నీటిని నింపేందుకు ప్రయత్నిస్తామన్నారు. రిజర్వాయర్ ను ఆరు నెలల్లోపే పూర్తి చేస్తామని వెల్లడించారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం లో నిర్మాణంలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో పంప్ హౌస్ నార్లాపూర్ రిజర్వాయర్, ప్యాకేజీ 3 ఓపెన్ కెనాల్ పనులతో పాటు ఎంజీకేఎల్ఐ మొదటి లిఫ్టులోని పంప్ హౌస్ స్విచ్ యార్డ్ పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి తో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎంజికేఎల్ఐ నెట్టంపా డు బీమా కోయిల్ సాగర్ ప్రాజెక్టుల పనులు చాలా అడ్వాన్స్ స్టేజిలో ఉండి కూడా గత ప్రభుత్వంలో పదేళ్ల పాటు పూర్తి కాలేదని విచారం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులన్నింటినీ 2026 మార్చి 31 లోపు పూర్తి చేస్తామన్నారు. వీరి వెంట నీటిపారు దల శాఖ ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ ఇంజనీర్ పెంటారెడ్డి, జిల్లా కలెక్టర సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్, డిసిసిబి ఉమ్మడి జిల్లా చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్, ఈఎన్సీ అనిల్ కుమార్ ఎస్సీ సత్యనారాయణ పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ చిత్రపటానికి
# క్షీరాభిషేకం

**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలో బీజేపీ మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. జనాభా గణనతో పాటు కులగణన చేయాలనే నిర్ణయం హర్షనీయమన్నారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్నా... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, బొట్ల ప్రసాద్, నులుగొండ సురేష్,పిల్లి రాజశేఖర్, బుడిగె సురేష్,అవుదుర్తి రమా, కోను శ్రీనివాస్,రాజ్ కుమార్, చిన్న మల్లేశం, నీలం రవి,రుత్త కిషన్,బొమ్మిన పరమేష్, గుండేటి గంగారం, గంగిశెట్టి రాజేశం, పొన్నగంటి రవి, సంఘ శంకర్, సునాకుల శ్రీనివాస్, హరీష్ పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నేరం నర్సయ్య, కేతిరెడ్డి నవీన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు దేశ నిర్మాణ శిల్పులని వారి శ్రమ లేకుండా అభివృద్ధి అసాధ్యమని అన్నారు. కార్మికులు పని చేసే ప్రతిచోటా వారి వంతు శ్రమ, అంకితభావం నిండి ఉందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణవాయువులా పనిచేసే ఈ వర్గాన్ని గుర్తించి, వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం కండువాలు అందజేసిన కేతిరెడ్డి నవీన్ రెడ్డి, గ్రామ పక్షాన కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రబాబు, కౌటం రవి, నాయకులు ఏఎంసీ డైరెక్టర్ కేతిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎద్దు కుమార్, పసుల బాల్ రాజ్, పసుల పర్శరాంలు, గాదె మధు, దర్శనం లక్ష్మణ్, కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మల్యాల సీఐటీయూ ఆధ్వర్యంలో



**కలంజ్యోతి, మల్యాల:** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మే డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు .మే డే సందర్భంగా సీఐటీయూ కార్మికుల జెండా ఎగరవేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని ని నాదాలు చేశారు. అనంతరం మిఠాయిలు పంచా రు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శోభా రాణి, రజిత, మధుమతి, మమత,జీపీ కార్మికులు కోరేపు మల్లేశం, రవి, నర్సమ్మ, ధర్మయ్య, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నాగారంలో
# ఘనంగా మేడే

**కలంజ్యోతి, నాగారం:** మండల పరిధిలోని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సీపీఎం పార్టీ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ హమాలి కార్మిక సంఘం ఎలక్ట్రీషన్ యూనియన్ పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం డి.యాదగిరి సంపేట కాశయ్య, బొడ్డు శంకర్, జాజుల సామేల్, హమాలి సంఘం అధ్యక్షుడు తోడుసు వీరయ్య, ఉపాధ్యక్షుడు అవుల అవిలయ్య, లక్ష్మయ్య, మహేష్, కనకయ్య, రమేష్ రెడ్డి, కోరమల్లు, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు వంగూరి కుమార్, ఉపాధ్యక్షుడు పాల్వాయి మహేష్, ఎలక్ట్రీషన్ యూనియన్ అధ్యక్షులు జానీపాషా, వీరయ్య పాల్గొన్నారు.

# పరిగెత్తినప్పుడే మార్పు సాధ్యం

టాలీవుడ్ ముద్దుగుమ్మ రాశీ ఖన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ కెరీర్ స్టార్టింగ్‌లో మంచి అవకాశాలు అందుకుని.. ఉత్తమ నటిగా పేరు సంపాదించుకుంది. ఊహలు గుసగుసలాడే చిత్రంతో తెలుగు పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే ఈ బ్యూటీ బ్లాక్ బస్టర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది. తర్వాత ఈ బ్యూటీ అగ్ర హీరోల సరసన అవకాశం కొట్టేసింది. బెంగాల్ టైగర్, జోరు, శివం, సుప్రీమ్, రాజా ది గ్రేట్, హైపర్, టచ్ చేసి చూడు, తొలిప్రేమ, శైత్కాన్కి, ఇమైక్కా నొడిగల్, అడంగా మారు, వెంకీ మామ, శ్రీనివాస కళ్యాణం వరల్డ్ ఫేమస్ లవర్, తిరు, పక్కా కమర్షియల్ వంటి తెలుగు తమిళ్, మలయాళం సినిమాల్లో నటించి.. తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంది. అలాగే తమిళ్ లో అరణ్మణై అనే సినిమాలో నటించి మరింత క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. కెరీర్ ప్రారంభంలో కన్నా ఇప్పుడు రాశీ ఖన్నాకు సినిమా అవకాశాలు తగ్గుముఖం పట్టాయని చెప్పుకోవచ్చు. ఇకపోతే ఈ హీరోయిన్ సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ.. ఓ వైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటూ తరచూ ఏదో ఒక పోస్టుతో ప్రేక్షకుల్ని అలరిస్తుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ లైట్ కలర్ పింక్ కలర్ శారీలో ఫొటో షూట్ చేసింది. ఈ పిక్స్ అభిమానులతో పంచుకుని మోటివేషన్ కోట్ రాసుకొచ్చింది. 'అల మీద స్వారీ చేయకండి.. మనం లక్ష్యంతో పరిగెత్తినప్పుడు మార్పు ప్రారంభమవుతుంది' అంటూ వ్యాఖ్యలు జోడించింది.

